APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ గురువారం 10 సెప్టెంబరు 2026 సంపుటి: 01 సంచిక :106 పేజీలు : 04 వెల: 2-00/-

## నాయకులు అహంకారానికి దూరంగా ఉండాలి ఎంపీ రామ్మోహన్ నాయుడు



- నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్న రామ్మోహన్
- అభ్యర్థి ప్రవర్తన ఎన్నికల్లో 68.9% ప్రభావం చూపుతుందని వెల్లడి
- ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచన
- ఎంత ఎదిగినా అహంకారం దగ్గరకు రానీయవద్దని హితవుపుతంత

# వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలి

### వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

- ★ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- ★ సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- ★ కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- ★ టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం మిగతా 2 లో



## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్!

- డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు
- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం
- స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం

- అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి ఛైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మిగతా 2 లో



## అమరావతిపై నాకు అభ్యంతరం లేదు.. మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు: విజయసాయిరెడ్డి

- ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సిందేనన్న విజయసాయి
- రెడ్డి, కమ్మ సామాజికవర్గాల వారే సీఎంలుగా ఉండాలా అని ప్రశ్న
- తమ పార్టీలో 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తానని వెల్లడి



### తెలంగాణలో మళ్లీ వర్షాలు..


## 20 జిల్లాలకు అలర్ట్ జారీ

- తెలంగాణలో మళ్లీ ప్రారంభమైన వర్షాలు
- రాష్ట్రంలోని 20 జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక
- హైదరాబాద్ సహా 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

## నెల్లూరులో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కు ఘనస్వాగతం

### స్వర్ణ భారత్ ట్రస్ట్ రజతోత్సవాలకు హాజరైన యూపీ సీఎం యోగి

- నెల్లూరులో ఘన స్వాగతం పలికిన మంత్రులు నారాయణ, సత్యకుమార్
- అక్షర విద్యాలయంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలన
- శిక్షణ పొందుతున్న యువతతో ముఖాముఖి నిర్వహించిన ఆదిత్యానాథ్
- ట్రస్ట్ సేవలను, విద్యాసంస్థల నిర్వహణను ప్రశంసించిన యూపీ సీఎం



నెల్లూరు: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సోమవారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేశారు. వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ (రజతోత్సవ) వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆయన మిగతా 2 లో

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

### బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ

- ★ కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- ★ 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- ★ పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- ★ లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు



హైదరాబాద్: తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని మిగతా 2 లో

## గ్రామ నిధులు నేరుగా సర్పంచ్‌లకే ఇచ్చేలా కొత్త బిల్లు ప్రవేశపెడుతున్నాం



- ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విధానంలో మార్పులు
- ఒత్తిళ్లను తట్టుకుని దృఢంగా ఉండాలని సర్పంచ్‌లకు సూచన

హైదరాబాద్ : తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన



### పన్నులు వసూలు చేయడం

## పవన్‌కు తెలుసు

పేపర్ మిల్లు వ్యవహారంపై స్పందించిన ఎంపీ పురందేశ్వరి

- పన్ను బకాయిలు మంత్రి పవన్ వసూలు చేస్తారన్న విశ్వాసం
- యాజమాన్యాలకు సామాజిక బాధ్యత ఉండాలని హితవు
- నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం

### ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్

- అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్.. భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు
- కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2 లో



# ఆ చీకటి రోజును తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు

**అందుకే జగన్ రెడ్డిని 11కి పరిమితం చేశారు**
**నిజం గెలిచింది కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**
**చంద్రబాబు అరెస్టుకు 3ఏళ్లయిన సందర్భంగా దీపాలు వెలిగించిన సునీత**
**ఆ రోజు పోరాటాల్ని మరోసారి గుర్తు చేసిన ఎమ్మెల్యే సునీత**









అనంతపురం సెప్టెంబర్ 9 అనంత సూర్య : 2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా ఎస్పీ జగదీష్**



అనంతపురం క్రైం ప్రతినిధి, సెప్టెంబర్ 9 అనంత సూర్య : ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ కోరారు. పోలీస్ స్టేషన్లు, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజీపడే క్రిమినల్, ట్రాఫిక్ చలాన్లు, సివిల్ కేసులను ఈ అవకాశం ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చు. లోక్ అదాలత్‌లో లభించే తీర్పు కోర్టు తీర్పుతో సమానమని, దీనివల్ల సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు ఉభయ పక్షాల మధ్య సంబంధాలు మెరుగవుతాయని తెలిపారు. కేసులు త్వరితగతిన ముగింపు కావాలనుకునే వారు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను కానీ, న్యాయ సేవాధికార సంస్థను కానీ సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని వివాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల ఒత్తిడి నివారణకే యోగా సాధన



అనంతపురం క్రైం ప్రతినిధి, సెప్టెంబర్ 9 అనంత సూర్య : విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించి, శారీరక ధారుడ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బందికి బుధవారం ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్, హెడ్ కానిస్టేబుల్ చలపతి సిబ్బందితో పలు రకాల ఆసనాలు, ప్రాణాయామం చేయించి వాటి ఉపయోగాలను వివరించారు. దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు. ఈ యోగా సాధనను ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షించగా.. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆరఐ పవన్ కుమార్, పలువురు ఆరఎసఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్కేయూలో అకాడమిక్ కన్సల్టెంట్ ఫలితాలు విడుదల చేయాలి



అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : అకడమిక్ కన్సల్టెంట్స్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని, ఫలితాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్ జ్యోతి కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, పవన్ మాట్లాడుతూ.. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరిగిన అకడమిక్ కన్సల్టెంట్స్ (బోధన సహాయకులు) ఉద్యోగుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు జరిగి 10 రోజులు కావస్తున్నా.. ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదన్నారు. దీనివల్ల యూనివర్సిటీ బయట రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయన్నారు. ఆ రకమైన ఊహాగాలకు అడ్డకట్ట వేస్తూ.. వెంటనే ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఫలితాలు విడుదల చేయకపోవడం వల్ల రెగ్యులర్ టీచింగ్ సిబ్బంది లేక కేవలం ఆ ఉద్యోగులపై ఆధారపడిన విభాగాలలో తరగతులు బోధించేవారు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 2వ తేదీ నుంచి మూడవ సెమిస్టర్ తరగతులు ప్రారంభమైన బోధన సిబ్బంది లేకపోవడంతో చాలా విభాగాలలో ఇప్పటివరకు తరగతులు జరగలేదన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వర్సిటీలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పి తరగతులు సక్రమంగా జరిపించాల్సిన ప్రిన్సిపాల్ సిబ్బంది ఫలితాలను అడ్డుకొని విద్యార్థులను గాలికి వదిలేసి తన పంతం కోసం అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం మీకు తెలిసి కూడా ఆయనపైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయనపై వెంటనే చట్టపరమైన తీసుకోవాలని కోరారు. అకడమిక్ కన్సల్టెంట్స్ ఇంటర్వ్యూ ఫలితాలను వెంటనే విడుదల చేసి వర్సిటీలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుటకు కృషి చేయాలని. లేనిపక్షంలో రాబోవు కాలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ నాయకులు సురేష్, మల్లేష్, ఓబులేసు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రెల్లీస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**- ఐక్య విద్యార్థి నేతల డిమాండ్**



అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : చిన్నారి పైన లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఐక్య విద్యార్థి సంఘాల నేతలు ట్రెల్లీస్ స్కూల్ వద్ద తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. లైంగిక వేధింపులకు గురైన విద్యార్థిని తల్లిదండ్రులను స్కూలు యాజమాన్యం భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఘటన జరిగి పది రోజులవుతున్నా.. ఎందుకు గొప్పంగా ఉంచారని అక్కడున్న పోలీసు అధికారులను నిలదీశారు. ట్రెల్లీస్ స్కూల్‌కు ఇవేమీ కొత్త కాదని, చాలా మంది బాధితులు ఉన్నారని, అలాంటి వారిని ఐక్యత చేసి ఎస్పీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థిని తల్లిదండ్రులను ఆదుకొని, వారికి భద్రత ఇవ్వాలని, తల్లిదండ్రులకు ఏమైనా జరగరాని ఘటన జరిగితే స్కూలు యాజమాన్యం బాధ్యత వహించాలని తెలిపారు. తమ పిల్లకు ఇలా జరిగిందని స్కూల్ యాజమాన్యంను ప్రశ్నిస్తే ఇది చిన్న విషయమేనని తేలిగ్గా మాట్లాడారని విద్యార్థి తల్లి మీడియాకు తెలిపారు. స్కూల్ యాజమాన్యంపై ఫోక్సో కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి నేతలు బీసీ సురేష్ యాదవ్, అమర్ యాదవ్, ఓతూరు పరమేష్, యనుమల నరేష్, పాపిరెడ్డిపల్లి పృథ్వి, వినోద్, నరసింహ, విజయ్, రాజేష్, మంజునాథ్, వంశీ తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

# టీడీపీ సినిమాకు ఇంటర్వెల్ అయింది







అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : రాష్ట్రంలో కూటమి పాలన సగం సమయం పూర్తి చేసుకుంది.. టీడీపీ సినిమాకు ఇంటర్వెల్ అయిపోయింది.. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా వైఎస్ జగన్ పరిపాలనే బాగుండేది అనే చర్చ జరుగుతోందని వైసీపీ రీజనల్ కోర్డినేటర్ మిధున్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రీజనల్ కోర్డినేటర్ మిధున్‌రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్టీ సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి తదితరులు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా మిధున్‌రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఎక్కడా లేనివిధంగా ఒకే నోటిఫికేషన్‌తో పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగుల నియామకాలు పూర్తి చేస్తే.. ఒక్క ఆరోపణ కూడా రాలేదని, కానీ కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. రెండేళ్లుగా రైతాంగం కష్టాలు అన్నీఇన్నీ కావన్నారు. విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ర్యాలీలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇంటింటికీ టీడీపీ చేపడితే ప్రజలెవరూ పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎంతో మంది వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని, వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుంటునే క్యాడర్‌కు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమంతా పటిష్టంగా పని చేద్దామని, అందరూ పార్టీ ఆదేశాల మేరకు పోటీ చేయాల్సి ఉంటుందన్నారు. మేం పెద్ద నాయకులమని భావించవద్దు అని, అందరూ పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజల పక్షాన మనం బలంగా పోరాడుతున్నామని, అధికారం ఉందని మనపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఇకపై ఏ కార్యకర్తపైనైనా అక్రమ కేసులు పెడితే వకాల్తాపై సంతకం చేసి ఇవ్వండి.. మీ అందరికీ నేను తోడ్పాటుగా ఉంటానని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 10 వేల మంది వరకు ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్నామని, మన కష్టానికి గుర్తింపు ఈ ఐడీ కార్డు అని, రెండు వారాల్లో ఈ కార్డులను అందజేస్తామన్నారు. రెండేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పటిష్టమైన నెట్‌వర్క్ ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ ధైర్యంగా వెళ్దామన్నారు. ఎన్టీఆర్ ప్రభంజనంలోనే అనంతపురం పార్లమెంట్ మనం గెలిచామని, ఈసారి ఎన్నికల్లో అనంతపురం జెడ్పీ గెలవడానికి మనకు అవకాశాలు ఉన్నాయని, మునిసిపాలిటీ, కార్పొరేషన్లు కూడా మనం గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉంటే.. 2029 ఎన్నికల్లో మన విజయానికి తిరుగులేదన్నారు. అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. జగన్ కంటే.. ఎక్కువ పథకాలు ఇస్తామని చెప్పి చంద్రబాబు మోసం చేశారన్నారు. రెండేళ్ల కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, లోకల్‌బాడీ ఎలక్షన్‌లో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారన్నారు. ఈ ప్రభుత్వంలో అమరావతిలో తప్పితే ఎక్కడా అభివృద్ధి లేదని, ఇతర ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల స్థానాల్లో మనం విజయకేతనం ఎగురవేద్దాం అన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను బలంగా ఎదుర్కొందామని, ప్రతిపక్షం మనకు కొత్త ఏమీ కాదన్నారు. 2014లో మన పార్టీ గెలవకపోయినా, ఎవరూ అధైర్యపడలేదని, కలిసికట్టుగా పనిచేసి 2019లో విజయం సాధించామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కుల, మత, ప్రాంత, రాజకీయాలు చూడకుండా పథకాలు అందజేశామని, ప్రజా సేవే పరమావధిగా పని చేశామన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చామని, కానీ ఐదేళ్లలో మనం చేసిన మంచిని బలంగా చెప్పుకోలేకపోయామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కొన్ని విషయాల్లో మనం వెనుకపడ్డామని, భవిష్యత్‌లో అలాంటి పరిస్థితి రాకుండా చూసుకుందామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తే అధినేత అని, ఈ విషయాన్ని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని ముందుకు వెళ్తున్నారన్నారు. రెండేళ్ల పాలన అవినీతి నిలయంగా మారిపోయిందని, మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ప్రజాప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. గతంలో అనంతపురం జిల్లాలో అనేక అరాచకాలను బలంగా ఎదుర్కొన్నామని, ఇప్పుడు కూడా ఎదుర్కొంటామన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో మనం విజయం సాధించాలంటే స్థానిక ఎన్నికల్లో తప్పకుండా గెలవాలని, అందరూ ఐక్యమత్యంగా ఉందామన్నారు. పార్టీ నియమించిన అభ్యర్థులను గెలిపిద్దామని, కలిసికట్టుగా గ్రామాల్లో అధికార పార్టీని ఎదుర్కొందామన్నారు. అనంతపురం జిల్లాపరిషత్, మేయర్ స్థానాతోపాటు మునిసిపల్ చైర్మన్ల స్థానాలను కూడా కైవసం చేసుకునేలా ముందుకుసాగుదామన్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలు నియంతల్లా వ్యవహరిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల సమయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమర్థవంతులైన అభ్యర్థులను నిర్ణయించుకుని గెలిపించుకుందామని, బహుశా అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఎన్నికలు ఉంటాయన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా ప్రతినిధుల అవినీతితోపాటు సూపర్ సిక్స్ సహా 143 హామీలపై నిలదీద్దామని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు, కూటమి పరిపాలన వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిద్దామన్నారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎన్నారై విభాగం అధ్యక్షులు గురురాజను కలిసిన ఎంపీ అంబికా



అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : తెలుగుదేశం పార్టీ ఎన్నారై విభాగం అధ్యక్షులు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.గురురాజను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కలిసి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులను తెలుగుదేశం పార్టీతో మరింత అనుసంధానం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో గురురాజా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

అనంత సూర్య తెలుగువార్త


# వీధి కుక్కల ఆపరేషన్లలో అవకతవకలు



**కమిటీలోని ఎన్జీవో ప్రతినిధి సంతకం లేకుండానే నిధుల మళ్లింపు బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ నేలపై కూర్చుని డిస్కవర్ అనిల్ నిరసన**

**అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య :**

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్సల పేరుతో భారీ స్థాయిలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సామాజిక కార్యకర్త, డిస్కవర్ అనంతపురం అనిల్‌కుమార్ తీవ్ర స్థాయిలో నిరసనకు దిగారు. నగర పాలక అధికారుల తీరును నిరసిస్తూ.. బుధవారం ఆయన నేరుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్ఓ) చాంబర్‌లోకి వెళ్లి, నేలపై బైఠాయించి ధర్నా చేపట్టడంతో కార్పొరేషన్ కార్యాలయంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మీడియాతో డిస్కవర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నగరం పరిధిలో ఇప్పటివరకు దాదాపు 4,800 వీధి కుక్కలకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేసినట్లు అధికారులు కాగితాల్లో కాకి లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో మాత్రం వీధి కుక్కల సంఖ్య తగ్గక పోగా, ప్రజలు వాటి బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల ఆపరేషన్లు, సంరక్షణతో ఎలాంటి సంబంధం లేని, అసలు అర్హతలే లేని కొన్ని ఎన్‌జీవోల ప్రతినిధులతో ఫోర్జరీ సంతకాలు చేయించి ఫైళ్లను ఆమోదింపజేసుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. శస్త్రచికిత్సలు నిజంగానే జరిగాయో లేదో నిర్ధారించేందుకు ఇప్పటి వరకు నిర్వహించిన ఏడు 'ఆర్గాన్ కౌంట్' ఫైళ్లను తమకు చూపించాలని అనిల్‌కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ ఏడు ఆర్గాన్ కౌంట్లకు సంబంధించి కమిటీలో ఉన్న అర్హులైన ఎన్జీవో ప్రతినిధుల సంతకం లేకుండానే నిధులు మళ్లించారన్నారు. ఇందుకు ఎన్జీవో ప్రతినిధి అయిన సోహెల్ ప్రత్యక్ష సాక్షి అంటూ మీడియాకు చూపించారు. అయితే ఆర్గాన్ కౌంట్ ఫైళ్లను తమకు చూపించాలంటూ గంటల తరబడి నిరసన తెలియజేసినా.. సంబంధిత అధికారులు ఆ ఫైళ్లను బయటకు తీయకుండా కాలయాపన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల నియంత్రణ పేరుతో కేటాయించిన లక్షలాది రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టిందని, అధికారులతో పాటు కొంత మంది కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రధానంగా వీధి కుక్కల ఆపరేషన్ల ప్రక్రియ, కేటాయించిన నిధుల వినియోగంపై తక్షణమే ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, ఇప్పటివరకు జరిగిన 7 ఆర్గాన్ కౌంట్ రికార్డులను, నిధుల జమ-ఖర్చుల ఫైళ్లను మీడియా ముందు ఉంచాలని, కాకి లెక్కలతో నిధులు కాజేసిన అధికారులు, బోగస్ సంతకాలు చేసిన ఎన్‌జీవోలపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి ఎంహెచ్ఓ డాక్టర్ రాజా రవీంద్ర చౌదరి స్పందిస్తూ.. తాను వచ్చి రెండు నెలలైందని, నేనొచ్చిన తర్వాత ఒక ఆపరేషన్ మాత్రమే జరిగిందని, గతంలో చేసిన తప్పిదాలకు తనకు సంబంధం లేదని చెప్పారు.

# ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్న వితరణ



అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కుమారుడు, శింగనమల యువజన నాయకుడు సాకే రుత్విక్ 31వ పుట్టినరోజు వేడుకలను వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో రోగులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్స్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. హంగు, ఆర్భాటాలకు దూరంగా సేవాతత్వం, మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డాక్టర్స్ టీం సభ్యులు తెలిపారు. రోగులు, వృద్ధులకు భోజనం అందించారు. రుత్విక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రెడ్‌క్రాస్‌లో యువకులు రక్తదానం చేశారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి ఆదుకునేందుకు ఇలాంటి రక్తదానాలు ఎంతగానో దోహదపడుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్స్ టీం వ్యవస్థాపకులు గట్టు త్రిలోక్‌నాథరెడ్డి, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనాల హరికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, పుట్లూరు హరికృష్ణ యాదవ్, షబ్బీర్, వైసీపీ ఎస్సీ సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు, వైసీపీ విద్యార్థి విభాగం శింగనమల అధ్యక్షులు వడ్డి రేవంత్‌రెడ్డి, బీకేఎస్ మల్లెపూలు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది

- అక్రమ అరెస్టుకు మూడేళ్లయిన సందర్భంగా.. నగరంలో కాగడాల ప్రదర్శన
- టవర్‌క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సాగిన ప్రదర్శనలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**నిజాయితీకి సంకెళ్లు వేసి రాక్షసానందం పొందారు.. సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొచ్చారు : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**చంద్రబాబు అరెస్టుతో జగన్ పతనాన్ని తెచ్చుకున్నారన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

**అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య :**

నిజాయితీకి సంకెళ్లు వేసి సైకో జగన్‌రెడ్డి రాక్షసానందం పొందారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిజం గెలిచింది పేరుతో అనంతపురం నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజం గెలిచిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. సామాన్య ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9, 2023 అన్నది రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు అని.. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన ఎన్ని సేవలు అందించారో తెలుగు ప్రజలు ఎవరూ మర్చిపోరన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారన్నారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా ఒక 73 ఏళ్ల చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి వేళ అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేయడం నాటి వైసీపీ సైకో పాలనకు పరాకాష్ట అని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీఐడీ, పోలీసు వ్యవస్థలను అధికార పార్టీ తమ సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబును అరెస్టు చేసినా.. ఎక్కడా కుంగిపోకుండా తన నిజాయితీని నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి నిరసనలు తెలిపారు. కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే కాదు.. హైదరాబాద్, బెంగళూరు, అమెరికా, లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ ప్రవాసాంధ్రులు చంద్రబాబుకు మద్దతుగా ఐటీ కారిడార్లలో నిరసనలు చేపట్టారన్నారు. ఆయన కడిగిన ముత్యంలా బయటికి వచ్చారన్నారు. నాడు జైలు గోడల మధ్య చంద్రబాబు పడ్డ కష్టం, క్యాడర్ చేసిన త్యాగాలు వృథా పోలేదని.. ఈరోజు ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుపరిపాలన వైపు అడుగులు వేస్తోందన్నారు. ఏపీని అమరావతి, పోలవరం ద్వారా ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఇటు మంత్రి నారా లోకేష్, అటు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. అందుకే ఈరోజు ఆ చీకటి రోజులు గుర్తు చేసుకుంటూ ఈ ప్రదర్శన నిర్వహించామని, సామాన్య ప్రజలు సైతం తరలివచ్చి సంఘీభావం తెలిపారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. చంద్రబాబుపై కక్ష సాధింపులకు పాల్పడిన వైసీపీకి రాష్ట్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు.



చంద్రబాబు తప్పు చేయలేదని ఆరోజు తెలుగు ప్రజలంతా నమ్మారని, కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం నిరంకుశంగా వ్యవహరించి తన పతనాన్ని తానే కోరి తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమం లో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దలవాయి దంపతులకు ఆత్మీయ సత్కారం



అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన దలవాయి రమాదేవి, ఆమె భర్త దలవాయి వెంకటనారాయణలు తొలిసారిగా జగ్గయ్యపేటకు విచ్చేయడంతో.. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, రాష్ట్ర అంగన్వాడీ అధ్యక్షురాలు ఆచంట సునీతమ్మల ఆహ్వానం మేరకు వారి వారి స్వగృహాలకు వెళ్లారు. అక్కడ వారి ఆతిథ్యాన్ని ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి దంపతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి పట్టువస్త్రాలను అందజేశారు. శాలువాలతో సత్కరించారు. అలాగే వడ్డెర సంఘం నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు కూడా ఎమ్మెల్సీ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో వడ్డెర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు బలహీన వర్గాలు కాదు.. ఆత్మగౌరవంలో తలవంచరు



ధర్మవరం, : బీసీలు బలహీన వర్గాలు కాదని, ఆత్మగౌరవం విషయంలో ఎవరి ముందు తలవంచరని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. గౌట్లూరులో జరిగిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీ కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా దేశాన్ని అభివృద్ధి పథంలో



నడిపిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కదిరి--ముదిగుబ్బ మధ్య రూ.650 కోట్లతో హైవే అభివృద్ధి, ఆయుర్వేద మెడికల్ కాలేజీ, మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్, ముదిగుబ్బలో ఆస్పత్రి, ధర్మవరంలో డయాలసిస్ సదుపాయాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.ప్రజల ఆశీర్వాదంతో ధర్మవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సమావేశంలో బీజేపీ, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యం చంద్రబాబు

## - ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి

అనంతపురం, సెప్టెంబర్ 9 అనంత సూర్య : నిజాయితీకి సంకెళ్లు వేసి సైకో జగన్‌రెడ్డి రాక్షసానందం పొందారని, కానీ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి పేర్కొన్నారు. నిజం గెలిచింది పేరుతో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ నేత దలవాయి వెంకటనారాయణలు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9, 2023 అన్నది రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు అని.. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన ఎన్ని సేవలు అందించారో తెలుగు ప్రజలు ఎవరూ మర్చి పోరన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారన్నారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా ఒక 73 ఏళ్ల చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి వేళ



అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేయడం నాటి వైసీపీ సైకో పాలనకు పరాకాష్ట అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405